

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 10-01-2025 | సంపుటి - 21 సంచిక -264 రూ : 4 పేజీలు: 8


## ఫార్ములా కేసులో ముగిసిన

# కేటీఆర్ విచారణ



**ఆరున్నర గంటలపాటు విచారించిన అధికారులు**

**నిధుల మళ్లింపుపై ముగ్గురు అధికారుల ఆరా**

**విచారణ సమయంలో హాజరైన అడ్వకేట్ రామచంద్రరావు**

**రేవంత్ ప్రశ్నలనే ఏసిబి అడిగిందన్న కెటిఆర్**

**హైదరాబాద్ జనవరి 09 :** ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కాగా..దాదాపు ఆరున్నర గంటలపాటు ఎసిబి అధికారులు చేసిన విచారణ ముగింసింది. ఫార్ములా కేసులో నిధుల మళ్లింపుపై కేటీఆర్‌ను విచారించేం దుకు ఏసీబీ అధికారులు ఆయనను నడిపించి విచారణ కోసం తీసుకొచ్చారు. ఈ కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్.. కేటీఆర్‌ను విచారించారు. ఈ విచారణను జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణను వేరే గది నుంచి చూసేందుకు కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావును అనుమతించారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరుకావాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో పెద్ద మొత్తంలో

..మిగతా 2లో

## సుప్రీంలో కేటీఆర్‌కు చుక్కెదురు

**క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో** 2



## గౌతమి అలల ఊయలపై

# భద్రాద్రి రాముడు

**అపురూపం రాములోరి జలవిహారం**

సీతారాముల జలవిహారం ముగ్ధ మనోహరం

భాజా భజంత్రీల సందడి.. వేద ఘోష పరిమళాలు

మిరిమిట్లు గొలిపే వెలుగు జిలుగులు.. అశేష భక్తజన సందోహం

'హైలెస్సో హైలెస్సా' అంటూ ఆ చూడాముచ్చటైన జంట నదీ విహారం

జగదభి రామ జానకి రామా అంటూ భక్తుల జయ జయ ద్వానాలు

శ్రీరామచంద్రుడు సీతా లక్ష్మణ సమేతంగా గావించిన తెప్పోత్సవం

ఆబాలగోపాలాన్ని మైమరిపించింది

దక్షిణ అయోధ్య భద్రాచలం మురిసి మెరిసింది



## అమల్లోకి భూభారతి చట్టం

**బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్**

సత్వరం చట్టం అమలకు చర్యలు తీసుకుంటాం

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

02

## తిరుపతి తొక్కిసలాటపై ప్రభుత్వం సీరియస్

**ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటు!**

తిరుపతి ఘటనలో నిర్లక్ష్యానికి మూల్యం

డిఎస్పీ రమణకుమార్...గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డిలపై వేటు

ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్‌వో శ్రీధర్‌ల బదిలీ

ఈవో సహా అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

02



## మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

**కోకాపేటలోని ఆయన గృహం వద్ద భారీగా పోలీసులు**

02



## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన

# ప్రధాని మోదీ

**భువనేశ్వర్, జనవరి 09 :** విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో

..మిగతా 2లో

## విశాఖ సికింద్రాబాద్

# వందేభారత్ లో తాజా మార్పులు..!!



తెలుగు రాష్ట్రాల్లో వందేభారత్ కు ప్రాధాన్యత పెరుగుతోంది. ఇప్పటికే కొనసాగుతున్న వాటితో పాటుగా మరో రెండు వందేభారత్ ప్రవేశ పెట్టేందుకు కసరత్తు జరుగుతోంది. అదే సమయంలో విశాఖ నుంచి తిరుపతికి వందేభారత్ స్లీపర్ పైన త్వరలోనే ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇక, విశాఖ సికింద్రాబాద్ వందేభారత్ అప్ గ్రేడ్ కానుంది. నేటి నుంచి ఈ రైలులో కొత్త మార్పులు అందుబాటులోకి రానున్నాయి.

**వందే భారత్ అప్ గ్రేడ్**

తెలుగు రాష్ట్రాల్లో సికింద్రాబాద్ విశాఖ మధ్య ప్రారంభమైన తొలి వందేభారత్ కు ఆక్యుపెన్సీ రేషియో పెరుగుతోంది. ఈ రైలుకు ఉన్న డిమాండ్ తో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ రైలును అప్ గ్రేడ్ చేస్తూ రైల్వే శాఖ అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ప్రస్తుతం 16 కోచ్ లతో నడుస్తున్న ఈ రైలు నేటి నుంచి 20 కోచ్ లతో అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా నిత్యం వెయిటింగ్ లిస్టు ఉంటున్న ఈ రైలు ప్రయాణీకులకు వెసులుబాటు కలగనుంది. విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు ప్రయాణీకులు ఈ రైలుకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

## 13 నుంచి రేవంత్ విదేశీ పర్యటన

**కోర్టు అనుమతి**



**హైదరాబాద్ జనవరి 09 :** ఈ నెల 13 నుంచి 24 వరకు బ్రిస్బేన్, దావోస్ లో పర్యటించేందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. ఓటుకు నోటు కేసులో నిందితుడిగా ఉన్న రేవంత్ బెయిల్ కోసం అప్పట్లో పాస్పోర్టును కోర్టుకు అప్పగించారు. త్వరలో పలు దేశాల పర్యటనకు వెళ్లాల్సి ఉందని, 6 నెలల్లు పాస్పోర్ట్ ఇవ్వాలని ఆయన అభ్యర్థించగా కోర్టు అంగీకరించింది.

## నిజ్జర్ హత్య కేసులో

# నలుగురికి ఊరట

**బెయిల్ మంజూరు చేసిన కోర్టు**



**న్యూఢిల్లీ, జనవరి 09 :** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఘటనలో అరెస్టయిన నలుగురికి బెయిల్ మంజూరయ్యింది. ఈ హత్యా ఘటన తరవాత భారత్, కెనడా ల మధ్య దౌత్య విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ కేసుపై

..మిగతా 2లో

## 5 చోట్ల కార్చిచ్చు

**అయిదుగురు మృతి.. 27 వేల ఎకరాల్లో మంటలు**



**లాస్ ఏంజిల్స్, జనవరి 09 :** అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో కార్చిచ్చు ఆగడం లేద ం. వరుసగా రెండో రాత్రి కూడా అక్కడి అడవులు అంటుకున్నాయి. దీంతో తీవ్ర నష్టం జరిగింది. అయిదు ప్రదేశాల్లో దావానలం చెలరేగుతున్నట్లు అధికారులు చెప్పారు. అయితే ఈ కార్చిచ్చు వల్ల అయిదుగురు మృతిచెందారు. అయిదు చోట్ల మంటల వల్ల సుమారు 27 వేల ఎకరాల అడవి దగ్ధం అవుతున్నది. పాలిసేడ్స్, ఈటాన్ వద్ద భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. ఈ రెండు చోట్ల మంటల్ని ఆర్పడం ఇబ్బందిగా మారింది. శాన్ ఫెర్నాండో వ్యాలీలో మాత్రం కార్చిచ్చును అదుపు చేయడంలో అగ్నిమాపక సిబ్బంది సక్సెస్ అయ్యింది. ఈటాన్ సిటీలో అయిదుగురు మృతిచెందారు. నగరం నుంచి సుమారు 1.37 వేల మంది ని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రునియన్ కానియన్ వద్ద దావానలం వ్యాపించడంతో.. హాలీవుడ్ కొండల్లోని వీధులన్నీ రద్దీగా మారాయి. జనం భయంతో పరుగులు తీస్తున్నారు. అనేక మంది హాలీవుడ్ సెలబ్రిటీల ఇండ్లు కూడా

..మిగతా 2లో

# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

హైదరాబాద్, జనవరి 09 : 'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ



తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ర్వోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్‌ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.

## సుప్రీంలో కేటీఆర్‌కు చుక్కెదురు

**క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో**

**15న విచారిస్తామన్న చీఫ్ జస్టిస్ ఖన్నా**

న్యూఢిల్లీ, జనవరి 09 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు. ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు. అప్పటి దాకా కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు... కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన విషయం తెలిసిందే. అలాగే మధ్యంతర ఉత్తర్వులను కూడా హైకోర్టు కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కేటీఆర్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అత్యవసరంగా విచారణకు తీసుకోవాలని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరినప్పటికీ సుప్రీం కోర్టు సీజేఐ నిరాకరించారు. హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన వెంటనే సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే దాన్ని అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదంటూ 15 విచారణ జరుపుతామంటూ ఆరోజు లిస్ట్ చేశారు. అయితే ఈరోజు కేటీఆర్ తరపు న్యాయవాదులు సీజేఐ ధర్మాసనం ముందు హాజరై.. ఇది చాలా సున్నితమైన అంశమని.. కేటీఆర్ అరెస్ట్ అయ్యే అవకాశం ఉన్నందున్న ఈరోజు లేదా రేపు విచారణ జరపాలని కేటీఆర్ న్యాయవాదు కోరారు. అయితే ఇది అంత అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతూ ఈనెల 15న విచారణకు లిస్ట్ చేసినందున ఇక ఆరోజే విచారస్తామని సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.

## 5 చోట్ల కార్చిచ్చు

మొదటి పేజీ తరువాయి...

దగ్ధం అయ్యాయి. కాలిఫోర్నియా భారీ విపత్తు చోటుచేసుకున్నట్లు అధ్యక్షుడు బైడెన్ ప్రకటించారు. ఫెడరల్ నిధుల్ని రిలీజ్ చేసే యోచనలో సర్కారు ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం కాచిన లేదా బాటిల్ నీళ్లను మాత్రమే సేవించాలని పసిఫిక్ పాలిసేడ్స్ ప్రాంత ప్రజలకు అధికారులు సూచన చేశారు. నీటి కొరత ఏర్పడడంతో స్విమ్మింగ్ పూల్స్, చెరువల నుంచి నీటి తోడి మంటల్ని ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. మంటల్లో నటి పారిస్ హిల్టన్ ప్రాపర్టీ దగ్ధమైంది.

## మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

హైదరాబాద్, జనవరి 09:బీఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు, నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు కొనసాగిస్తున్నది. అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు విధిస్తూ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నది. ఇందులో భాగంగా సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం ఉదయంమే కోకాపేటలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లో నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. హరీశ్‌రావును కలవడానికి కూడా ఎవరినీ అనుమతించడం లేదు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. కాగా, ఏసీబీ విచారణకు న్యాయవాదితో వెళ్లేందుకు హైకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం కేటీఆర్ వెంట న్యాయవాదిని అనుమతించకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కేటీఆర్‌ను విచారించే ఏసీబీ కార్యాలయంలో దర్యాప్తు గదికి పకనే ఉన్న గ్రంథాలయ గదిలో న్యాయవాది ఉండేందుకు అనుమతించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు ప్రక్రియను ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలన్న ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించలేదు. గురువారం జరిగే విచారణ తీరును బట్టి అవసరమైతే పిటిషనర్ మళ్లీ కోర్టుకు రావచ్చని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ కే లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 6న ఏసీబీ దర్యాప్తుకు న్యాయవాదిని వెంటబెట్టుకుని వెళ్తే పోలీసులు అనుమతించకపోవడాన్ని సవాలు చేస్తూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం భోజన విరామ సమయంలో హైకోర్టు అత్యవసర విచారణ జరిపింది.

### ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును

## ప్రారంభించిన ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి...

156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హోటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

## నిజ్జర్ హత్య కేసులో నలుగురికి ఊరట

మొదటి పేజీ తరువాయి...

దర్యాప్తు చేపట్టిన టొరంటో పోలీసులు.. గతేడాది నలుగురు భారతీయులను నిందితులుగా పేర్కొంటూ అరెస్టు చేశారు. తాజాగా వారికి బెయిల్ మంజూరైంది.నిజ్జర్ కేసు లో ఫస్ట్ డిగ్రీ అభియోగాలపై కరణ్ బ్రార్, కమల్ ప్రీత్ సింగ్, కరణ్ ప్రీత్ సింగ్, అమర్‌దీప్ సింగ్‌ను గతేడాది మే నెలలో కెనడా పోలీసులు అరెస్టు చేశారు. భారత్‌కు చెందిన వీరిలో ముగ్గురు ఎడ్మంటన్ ప్రాంతంలో నివసిస్తుండగా.. అమర్‌దీప్ బ్రాంప్టన్ వాసి. గత కొన్ని నెలలుగా జైల్లో ఉన్న వీరికి కెనడాలోని దిగువ కోర్టు తాజాగా బెయిల్ మంజూరుచేసింది. అనంతరం ఈ కేసు విచారణను బ్రిటీష్ కొలంబియా సుప్రీంకోర్టుకు బదిలీ చేస్తున్నట్లు తెలిపింది. దీనిపై ఫిబ్రవరి 11న తదుపరి విచారణ జరగనుంది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ 2023 జూన్‌లో బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ అప్పట్లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. వాటిని సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. ఆ తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని పలుమార్లు స్పష్టంగా చెప్పింది. అయినప్పటికీ కెనడా మాత్రం ఆరోపణలు చేయడం మానలేదు. ఈక్రమంలోనే నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్‌వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలన్న నిర్ణయం తీసుకుంది. దీంతో ఒట్టావా కూడా మన దౌత్యవేత్తలపై బహిష్కరణ వేటు వేసింది.

## పాస్‌పోర్టు సూచీలో దిగజారిన భారత్ ర్యాంకు

న్యూఢిల్లీ, జనవరి 09 : ప్రపంచ పాస్‌పోర్టు సూచికలో భారత్ ర్యాంకు దిగజారింది. ఐదు పాయింట్లు తగ్గి 85వ స్థానంలో నిలిచింది. సింగపూర్ వరుసగా రెండోసారి తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ సంస్థ విడుదల చేసిన హెన్లీ పాస్‌పోర్టు సూచీ 2025 ప్రకారం భారత్ 2024లో లభించిన 80వ స్థానం కన్నా ఐదు పాయింట్లు దిగజారి 85వ స్థానంలో నిలిచింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వరుసగా 103, 101 స్థానాల్లో, అమెరికా 9, చైనా 60, జపాన్ 2, కెనడా 7 స్థానాల్లో నిలిచాయి. 2006-2025 మధ్య డాటా పరిశీలిస్తే భారత్ 2021లో అతి తక్కువగా 91, 2021లో అత్యధికంగా 71వ ర్యాంక్ పొందింది. గత 10 ఏండ్లుగా పాస్‌పోర్టు సూచీలో ర్యాంకింగ్ స్థాయి దిగజారుతూ వస్తున్న మొదటి ఐదు దేశాలలో వెనిజులా, అమెరికా, వనౌతు, బ్రిటన్, కెనడా ఉన్నాయి.

## ఫార్ములా కేసులో ముగిసిన కేటీఆర్ విచారణ


మొదటి పేజీ తరువాయి...

నిధుల చెలామణీ, అన్యాయంగా ఆర్థిక లావాదేవీలు జరగడం వివాదంగా మారింది. ఈ వివాదంలో కేటీఆర్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో విచారణకు ఎప్పుడు పిలిచినా కూడా రావాలని ఏసీబీ తెలుపగా, కేటీఆర్ వస్తానని చెప్పారు. కేటీఆర్‌కు ఈ కేసులో అనేక ఆరోపణలు వచ్చాయి, అవి నిరూపించ డానికి ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేటీఆర్‌ను ముగ్గురు ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. అరవింద్ కుమార్, దానకిషోర్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఈ విచారణ జరగింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రాజెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంపై ఏసీబీ కేటీఆర్‌ను విచారించింది. అయితే కేటీఆర్ విచారణ సందర్భంగా న్యాయవాదికి అనుమతి ఇవ్వాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. ఈ ఆదేశం ప్రకారం కేటీఆర్ విచారణను అనుసరించి, న్యాయవాది లైబ్రరీలో కూర్చోవడం ద్వారా ఏసీబీ చర్యలు తీసుకుంది. కేటీఆర్-న్యాయవాది సంభాషణలకు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విచారణ తర్వాత కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసేందుకు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆఫీస్‌లో విచారించారు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొనడం, స్టేట్‌మెంట్ రికార్డు చేయడం తదితర చర్యలు తీసుకున్నాయి. దీంతో ఈ కేసు విషయంలో తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయేనని రాజకీయ వర్గాలతోపాటు అనేక మంది ఆసక్తితో ఉన్నారు.

### సంధ్య తొక్కిసలాట ఘటన...

## 'గేమ్ ఛేంజర్' థియేటర్లకు పోలీసుల సూచనలు

* పుష్ప-2 విడుదల సందర్భంగా సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట ఘటన
* గేమ్ ఛేంజర్ సినిమాకు అప్రమత్తమైన పోలీసులు
* థియేటర్ల వద్ద ఎలాంటి హంగామా ఉండకూడదని సూచన




పుష్ప2 విడుదల సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియే టర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన నేపథ్యంలో రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' సినిమా విషయంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. గేమ్ ఛేంజర్ రేపు విడు దలవుతోంది. ఈ నేపథ్యంలో పోలీసులు థియేటర్లపై ప్రత్యేక దృష్టి సారించారు. థియేటర్ల యజమానులకు పోలీసులు పలు సూచనలు చేశారు. థియేటర్ల వద్ద ఎలాంటి హంగామా ఉండకూడదని పోలీసులు స్పష్టం చేశారు. టిక్కెట్లు తీసుకున్న ప్రేక్షకులను మాత్రమే లోనికి అనుమతించాలని థియేటర్ యాజ మాన్యానికి సూచించారు. కాగా, విడుదల రోజు వేకువజామున 4 గంటలకు గేమ్ ఛేంజర్ సినిమా అదనపు షో ప్రదర్శనకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

## తిరుపతి తొక్కిసలాటపై ప్రభుత్వం సీరియస్

తిరుపతి జనవరి 09 : తిరుపతి తొక్కిసలాట ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై తితిదే పరిపాలన భవనంలో సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. 'డీఎస్పీ రమణ కుమార్ బాధ్యత లేకుండా పనిచేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన రమణ కుమార్, గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డిని సస్పెండ్ చేశాం. ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్‌వో శ్రీధర్‌ను తక్షణమే బదిలీ చేస్తున్నాం. ఘటనపై న్యాయ విచారణ జరిపిస్తాం అని ప్రకటించారు. తితిదే ద్వారా మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తాం. తిమ్మక్క, ఈశ్వరమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి రూ.5 లక్షల చొప్పున సాయం చేస్తాం. గాయపడిన 33 మందికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున పరిహారం అందిస్తాం. బాధలో ఉన్నప్పటికీ స్వామివారి దర్శనం చేసుకోవాలనే సంకల్పం వారిలో ఉంది. 35 మందికి శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తాం' అని చంద్రబాబు తెలిపారు.



## యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. అందుబాటులోకి మరో 3 కోర్సులు

హైదరాబాద్:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా స్థాపించిన యంగ్ ఇండియాస్కిల్స్ యూనివర్సిటీలోమరో మూడు కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇప్పటికే ప్రారంభమైన కోర్సులకు అదనంగా ఈ 3 కోర్సులలో యువతకు శిక్షణ ఇవ్వనున్నట్టు స్కిల్స్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. కిమ్స్, ఏఐజీ ఆసుపత్రులు, టీ వర్క్స్ భాగస్వామ్యంతో 3 కోర్సులకు నోటిఫికేషన్లు జారీ చేశారు. అభివృద్ధి చెందుతున్న 17 ప్రాధాన్య రంగాలు, పరిశ్రమల అవసరాలకు సరిపడే విధంగా కోర్సులను రూపొందించినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఫార్మా, నిర్మాణ, బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఈ కామర్స్, లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాల్లో ఎక్కువ ఉపాధి అవకాశాలున్నాయని... ఆయా రంగాల్లో యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దనున్నట్లు అధి కారులు పేర్కొన్నారు. సంబంధిత రంగాల్లో పేరొందిన కంపెనీల భాగస్వామ్యంతో యువతకు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు అదే కంపెనీలో ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నారు. త్వరలో మరిన్ని కోర్సులను ప్రారం భించేందుకు యూనివర్సిటీ అధి కారులు కసరత్తు చేస్తున్నారు. కోర్సులకు సంబంధించిన తాజా సమాచారాన్ని తెలుసుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్ https://yisu.in ను సందర్శించాలని అధికారులు సూచించారు.

## నాపై పెట్టిన కేసుల గురించి ఏసీబీకి కూడా అర్థమైంది

* ఏసీబీ అధికారులు 82 ప్రశ్నలు వేశారన్న కేటీఆర్
* ఈ కేసులో ఎలాంటి విషయమూ లేదని వెల్లడి
* వంద కేసులు పెట్టినా ఎదుర్కోవడానికి సిద్ధమేనని స్పష్టీకరణ



రాజకీయ కక్షతోనే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఏసీబీకి కూడా అర్థమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఏసీబీ అధికారులు తనను అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగారని... అలా 82 ప్రశ్నలు వేశారన్నారు. ఈ కేసులో ఎలాంటి విషయమూ లేదన్నారు. పార్ములా ఈరేస్ అనే దానిని తాము తొలిసారి భారత్‌కు తీసుకు వచ్చామన్నారు. ఏసీబీ విచారణ ముగి సిన అనంతరం ఆయన బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో... కేసీఆర్ నేతృత్వంలో ఎంతో నిబద్ధతతో, ఎక్కడా అవినీతి లేకుండా పని చేశామన్నారు. ఫార్ములా ఈకార్ రేసింగ్ హైదరాబాద్‌లో కొనసాగించాలని భావించామని, అనుకున్నది అనుకున్నట్లుగా జరిగితే తెలంగాణకు భవిష్యత్తులో ఈవీ రంగంలో పెట్టుబడులు వస్తాయనే ఉద్దేశంతో పనిచేశామన్నారు. ఫార్ములా ఈరేస్ కేసులో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. అవినీతి పనులు తాము చేయబోమని... చేయాల్సిన అవసరం కూడా తమకు లేదన్నారు. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానని స్పష్టం చేశారు. విచారణకు హాజరయ్యేందుకు తనకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పానన్నారు. ఇలాంటివి ఇంకో వంద కేసులు పెట్టినా ఎదుర్కోవడానికి తాము సిద్ధమన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా... ఇబ్బందులకు గురి చేసినా ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా కైరంకొండ అశోక్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: బిజెపి చౌటుప్పల్ మండల పార్టీ నూతన అధ్యక్షునిగా మండలంలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కైరంకొండ అశోక్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి గురువారం నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. కైరంకొండ అశోక్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షునిగా, బీజేవైఎం మండల ఉపాధ్యక్షునిగా, బిజెపి మండల ఉపాధ్యక్షునిగా, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షునిగా, బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. తన ఎన్నికకు సహకరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా బిజెపి జిల్లా, మండల, బూత్ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యులు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

*** సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు అన్నారు. లక్ష్మీ దేవి పల్లి మండలంలోని మైలారం గ్రామం నందు గురువారం వాలీబాల్ పోటీలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వక సంబంధాలను పెంపొందిస్తాయని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శరీర ధృడత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలను నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దీటి లక్ష్మీపతి, సొసైటీ డైరెక్టర్ కంటెం సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి దారా శ్రీనివాస్, జలీల్ పాషా, కోడి లింగయ్య, మాజీ సర్పంచ్ లు కారం జనార్ధన్, జోగా రాజబాబు, బైకానీ కృష్ణ, పారిపర్తి రాజు, మారినేని మాధవరావు, నరేష్, లాలు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ కెజిబివిలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్:ముస్తాబాద్ కెజిబివిలో విద్యార్థులకు పోతుగల్ పిహెచ్‌సి ఆధ్వర్యంలో డాక్టర్ బి.గీతాంజలి వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే వెంటనే తెలియజేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ ఎస్.యాదగిరి, పిహెచ్ఎన్ పి.జ్యోతి, హెచ్ఎస్ ఎలగొండమ్మ, ఎఎన్ఎం పి.రేణుక, ఆశా వర్కర్ బి.నిర్మల, బి.అనిల్ కుమార్, ముస్తాబాద్ కెజిబివి స్పెషల్ ఆఫీసర్ జె.శ్రీలత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అల్విన్ కాలనీ డివిజన్ బిజెపి నూతన అధ్యక్షులుగా ఎత్తరి రమేష్

శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : అల్విన్ కాలనీ డివిజన్ బిజెపి నూతన అధ్యక్షులుగా ఎత్తరి రమేష్ నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి మాట్లాడుతూ డివిజన్ బిజెపి క్రియాశీల సభ్యుల ద్వారా అభిప్రాయ సేకరణ చేసి మెజార్టీ సభ్యుల అభిప్రాయం మేరకు అధ్యక్షులుగా నియమించామని తెలిపారు. అనంతరం ఎత్తరి రమేష్ మాట్లాడుతూ నా అధ్యక్ష పదవికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి,శేరిలింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,బిజెపి



రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆల్విన్ కాలనీ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ రవీందర్ రావు , మాధవరం కాంతారావు, డాక్టర్ కొరడాల నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, సెక్రెటరీ స్రవంతి, విజిత్ , దుర్గ ప్రసాద్, కేశవరావు, మణిభూషణ్, నర్సింగ్ యాదవ్ , నరసింహ చారి, కమలాకర్ రెడ్డి , రాజు, రఘు, తిరునగరి శ్రీనివాస్ ,మద్దతునిచ్చిన క్రియాశీల సభ్యులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. శక్తి కేంద్రం ఇంచార్జ్ గా ఉండి సభ్యత్వ నమోదు, బూత్ కమిటీల ఏర్పాటుకు పూర్తి సహకారం అందించి ప్రోత్సహించిన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ అధ్యక్షునిగా అందరి సహకారం తీసుకుని బాధ్యతయుతంగా పార్టీని అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు.

## రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

*** రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి: గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బిజెపి శేరిలింగంపల్లి నియోజకవర్గం పై దృష్టి సారించింది ఇందులో భాగంగా శేరిలింగంపల్లి లోని అన్ని డివిజన్ లోను అధ్యక్షులు నియమించింది. ఇందులో భాగంగా వీరందరూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్ అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా పార్టీ పటిష్టత, డివిజన్ సమస్యలపై దృష్టి సారించి గ్రూప్ రాజకీయాలు లేకుండా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు.పార్టీ పటిష్ట కోసం, రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆల్విన్ కాలనీ, పాపిరెడ్డి నగర్, మియాపూర్, లింగంపల్లి, గచ్చిబౌలి,వివేకానందనగర్,హాఫీజ్



పేట్ ,చందానగర్ డివిజన్లకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు , పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో కొత్తవారిని డివిజన్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పార్టీకి విధేయుడుగా ఉండాలని తెలిపారు. అంతేకాకుండా గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉంటూ అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.

*** కొత్తగా నియమింపబడ్డ డివిజన్ అధ్యక్షులు**

మియాపూర్ డివిజన్ ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ,హాఫీజ్పేట్ జితేందర్ ఆల్విన్ కాలనీ ఎత్తరి రమేష్‌వివేకానంద నగర్ డివిజన్ డాక్టర్ వంశీ రెడ్డి పాపి రెడ్డి నగర్ బాలు యాదవ్ లింగంపల్లి కిషోర్ ముదిరాజ్ గచ్చిబౌలి శివ సింగ్ చందానగర్ శ్రీనివాస్ రెడ్డి లను నియమించినట్లు తెలిపారు.

## ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కరించేలా బీసీ అసోసియేషన్ చొరవ తీసుకోవాలి

**కూర విశ్వనాథ్ , కోలా కమలాకర్ గౌడ్**




యాదాద్రి భువనగిరి, (ప్రజాస్ఫూర్తి) : హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ విద్యుత్ బిసి సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బీసీ అసోసియేషన్ చొరవ తీసుకోవాలని సమావేశం హాల్లో యాదాద్రి భువనగిరి బీసీ సంఘం జిల్లా నాయకులు కూర విశ్వనాధ్ కోలా కమలాకర్ గౌడ్ ఫ్లెక్సీతో డిమాండును మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ,రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యకు తెలియజేశారు. వారు స్పందిస్తూ ఆర్టిజన్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : ఆల్విన్ కాలనీ డివిజన్ వాంబే కాలనీ బీఆర్ఎస్ నాయకుడు రాజు ఆహ్వానం మేరకు అయ్యప్పస్వామి ఇరుముడుల కార్యక్రమం గురువారం కూకట్ పల్లి అయ్యప్పస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, వెంకటేష్ నాయుడు, అక్షయ్, ధన్వీర్, ప్రవీణ్, నజీర్ , త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కెటీఆర్ స్వరాష్ట్రంలో నిబద్ధతతో పని చేశారు

*** మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**

శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి ) : మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ స్వరాష్ట్రంలో నిబద్ధతతో పని చేసి తెలంగాణ కీర్తి పతాకను విశ్వవీధుల్లో రెపరెప లాడించారని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్ పైన కక్షపూరితంగా అక్రమ కేసు పెట్టి న సందర్భంగా గురువారం కేటీఆర్ నంది నగర్ నివాసం నుండి ఏసీబీ ఆఫీస్ కి బయలుదేరే సమయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు మాధవరం రంగారావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలోనూ ప్రజా సమస్యలే ఎజెండాగా పోరాడుతున్నాడన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడాడని తెలిపారు. ప్రతిపక్షంలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నాడని, దీంతో ప్రశ్నలను ఎదుర్కోలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు ఎజెండాగా పెట్టిన కేసుకు భయపడే ముచ్చటే లేదన్నారు. బిఆర్ఎస్ సైనికులు అందరము కేటీఆర్ కి మద్దతుగా ఉంటామని అన్నారు.





## వైభవంగా జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి ) : జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతనంగా నియమితులైన చైర్మన్గా నరేందర్ రెడ్డి, డైరెక్టర్లుగా శ్రీనివాస్ చారీ, రవీందర్, రాజు, వేణు గౌడ్ లచే ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయూరారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులను ఆయన శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మా రెడ్డి, క్రిష్ణ గౌడ్, రషీద్, , యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సాధించే దిశగా పోరాటం చేస్తా

**- బిసి సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శీలం స్వామి**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులను మార్గదర్శకంగా తీసుకొని వారి ఆశయ సాధనే లక్ష్యంగా పని చేస్తానని బిసి సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శీలం స్వామియ అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన శీలం స్వామి బిసి సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం బిసి సంఘం యూత్ జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహ బిసి సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శీలం స్వామిని నియమిస్తూ హైదరాబాద్ విద్యానగర్‌లోని బిసి సంఘం కార్యాలయంలో నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , బిసి యువత, నిరుద్యోగ, కార్మిక, కర్షకుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తానన్నారు. తమ హక్కుల సాధనే ధ్యేయంగా పని చేస్తూ,



బిసి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకపోతూ వాటిని సాధించే దిశగా పోరాటం చేస్తానన్నారు. గత 14 సంవత్సరాల నుండి బిసి ఉద్యమ పోరాటంలో పాల్గొంటూ, బిసిల కోసం నిరంతరం పోరాడుతూ, బిసి సంఘంలో చురుకుగా పాల్గొని క్రింది స్థాయి నుంచి అవకాశాలు పొందుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం రావడం పట్ల సంతోషిస్తున్నానని శీలం స్వామి పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన యూత్ జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహాకు, సంఘం జాతీయ నాయకత్వానికి, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అలల ఊయలపై భద్రాద్రి రాముడు ..!!

- * అపురూపం రాములోరి జలవిహారం
- * అశేష భక్తజన సందోహం...!
- * జగదభి రామ జానకి రామా అంటూ భక్తుల జయ జయ ద్వానాలు...!
- * దక్షిణ అయోధ్య భద్రాచలం మురిసి మెరిసింది...!





ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: శ్రీ రామచంద్రుడు సీతా లక్ష్మణ సమేతంగా గావించిన తెప్పోత్సవం కనులారా వీక్షించిన భక్తజనం. ఆ బాల గోపాలాన్ని మైమరిపించిన తెప్పోత్సవం.. భద్రాచలం మహా పుణ్యక్షేత్రం. పుణ్య తీర్థం కూడా. ముక్కోటి వేడుక తరతరాలుగా సాంప్రదాయ బద్ధంగా ఇక్కడ వైభవంగా జరుపుతారు. ఈ ఏడాది శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయన మహోత్సవాల్లో భాగంగా గురువారం సాయంకాల సంధ్యా సమయాన భద్రాచల పవిత్ర పావన గౌతమి నదీ తీరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జలవిహారం వేడుక కనుల పండుగగా, కమనీయంగా, రమనీయంగా నిర్వహించారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచల రామాలయంలో తొలుత వేద పండితులు ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భాజభజంత్రీల సందడి నడుమ, పల్లకిపై శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని వేంచేయింపచేసి, భక్తుల జయ జయ ద్వానాలతో ఊరేగింపుగా పవిత్ర గౌతమీ నది తీరానికి తీసుకొచ్చారు. ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంపు హంస వాహనంపై శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని కూర్చుండబెట్టి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. గోదావరి నదికి హారతులు ఇచ్చారు. వేద మంత్రాలను పఠించారు. విద్యుత్ కాంతులు మిరుమిట్లు గొలుపుతుండగా, గోదారమ్మ పులకిస్తుండగా, శ్రీరామ జయరామ అంటూ భక్తులు నినదిస్తుండగా, వేదగోష పరిమళాలు వెదజల్లుతుండగా ఆ చూడాముచ్చటైన అపురూప జంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారు జలవిహారం చేసిన తీరు భక్తులను తన్మయానికి గురిచేసింది. బాణాసంచా సందడి భక్తులను అలరించింది. పవిత్ర పావన గౌతమీ నదీ తీరంలో ఐదు సార్లు హంస వాహనంపై తిరుగుతూ వైకుంఠ రాముడు భక్తులకు సాక్షాత్కరించారు. మరోవైపు రకరకాల విద్యుత్ కాంతులతో బాణాసంచా కాల్చిన తీరు భక్తులను తన్మయానికి గురిచేసింది. గోదావరి ఇసుక తిన్నలపై కూర్చొని కనులారా ఈ వేడుక తిలకించిన భక్తజన హృదయాలు ఉప్పొంగాయి. శ్రీరామ..జయ రామ అంటూ భక్తులు చేసిన జయ జయ ద్వానాలు మిన్నంటాయి. గోదావరి తీరం అంతా జనసంద్రమైంది. గోదావరి తీరం వద్ద ప్రత్యేక ఆకర్షణగా ఈసారి అధికారులు తీసుకున్న చర్యలు భక్తులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ స్వామివారి తెప్పోత్సవ వేడుకలో... తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి గౌతమ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం రామాలయం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, దేవాలయ వేద పండితులు, ఉద్యోగులు,అర్చక స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యానికి సహాయం అందించి ఆదుకున్న కలెక్టర్

- పదో తరగతి వరకు మెరుగైన విద్యను అందిస్తామని భరోసా
- కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: వైద్యానికి సహాయం అందించి ఆదుకున్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండాకు చెందిన రమావత్ చందు కొడుకు రమావత్ రోహిత్ ఇల్లంతకుంట మండలం గాలిపెల్లిలోని బీసీ సంక్షేమ హాస్టల్లో చదువుతున్నాడు. ఇటీవల పాముకాటుతో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందాడు. వైద్య ఖర్చులకు సంబంధించి రూ.1లక్ష 50 వేల రూపాయల చెక్కును రమావత్ చందు భార్య రజితకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాయింట్ కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో కలిసి గురువారం అందజేశారు. అలాగే విద్యార్థికి పదో తరగతి వరకు మెరుగైన విద్యను అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సహాయం అందించిన కలెక్టర్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బోడుప్పల్ కార్పొరేషన్ లో సాధారణ సర్వ సభ్య సమావేశం






బోడుప్పల్ , (ప్రజాస్ఫూర్తి) : బోడుప్పల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశ మందిరంలో గురువారం సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు డివిజన్ లలో నూతన డ్రైనేజి నిర్మాణములకు, నూతన బి. టి , సి. సి. రోడ్ల నిర్మాణములకు , పలు అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు రూ.43.37 కోట్ల తో పనులకు ఏకగ్రీవముగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొని పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో కమీషనర్ జి. రామలింగం,డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు , నగర పాలక సంస్థ వివిద శాఖది పతులు, ఇతర శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.



## సెయింట్ మేరీస్ హైస్కూల్లో ముగ్గుల పోటీలు

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: చిన్నారులు,విద్యార్థులు, తమలోని సృజనాత్మకతను వెలికితీశారు. అందమైన ముగ్గులను అవిష్కరించారు. సంక్రాంతి పండుగను ముందుగానే తెచ్చారు. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని సెయింట్ మేరీస్ హైస్కూల్లో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఒకరినొకరు పోటీపడి ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూబీ,అసిస్టెంట్ థెరిసా, సుపీరియర్ మేరీ జాన్,లిల్లీ డేనియల్స్ ,భార్గవి బెన్నీ, న్యాయనిర్ణీతలుగా ఉష, ప్రేమ లత, హేమలత లు పాల్గొన్నారు.






# వాటర్ హీటర్ ఎంత డేంజరో మీకు తెలుసా..?

## మీరు ఇంకా ఉపయోగాస్తున్నారా..?

ఒకప్పుడు కట్టెలపొయ్యిని ఎక్కువగా స్నానానికి నీళ్లను వేడి చేసుకోవడానికి ఉపయోగించేవారు. తరువాత గ్యాస్ స్టవ్‌పైన పెట్టుకొని ఇప్పుడు ఎక్కువగా ఎలక్ట్రిక్ హీటర్లను వాడుతున్నారు. అయితే ఇలా ఎలక్ట్రిక్ హీటర్ల వల్ల నీళ్ల వేడిచేసి స్నానం చేసుకుంటే చాలా ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. హీటర్‌లో ఉండే హీటింగ్ ఎలిమెంట్ ఒక ఎలక్ట్రిక్ రెసిస్టర్, ఇది జూల్ హీటింగ్ సూత్రంపై పనిచేస్తుంది. ఈ రెసిస్టర్ విద్యుత్ శక్తిని ఉష్ణ శక్తిగా మారుతుంది. ఇలా కావడం వల్ల చాలా ప్రమాదాలు నష్టాలు వున్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

*** ఎలక్ట్రిక్ హీటర్ నీళ్లతో స్నానం చేయడం వల్ల కలిగే నష్టాలు**

ఎలక్ట్రిక్ హీటర్ల వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. సరిగ్గా నీళ్లల్లో పెట్టి స్విచ్ ఆన్ చేయకపోతే అది షాట్ సర్క్యూట్ కి దారితీసే ప్రమాదం ఉంది. ప్రాణాలు పోయిన సంఘనలు కూడా గతంలో చాలా ఉన్నాయి. హీటర్ వల్ల నీళ్లు త్వరగా వేడి అవతాయి. ఇలాంటి నీళ్లతో స్నానం చేయడం వల్ల చర్మ సమస్యలు అధికమయ్యే ప్రమాదం ఉంది. దురద, పొక్కులు, చర్మం ఊడిపోవడం లాంటివి జరగవచ్చు. హీటర్ ఆన్ చేసినప్పుడు గాలిలో కార్బన్ మోనాక్సైడ్ లాంటి హానికరమైన వాయువులు విడుదలౌతాయి. ఇవి శ్వాసకోస సమస్యలను పెంచుతాయి. తలనొప్పి, వికారం లాంటి సమస్యలు పెరుగుతాయి. ఎక్కువ వేడి నీళ్లతో స్నానం చేయడం వల్ల గుండెపోటు సమస్యలు కూడా వస్తాయి. ఎలక్ట్రిక్ హీటర్లు వాడడం వల్ల విద్యుత్తు ఖర్చుకూడా ఎక్కువగానే ఉంటుంది. కరెంట్‌ను ఎక్కువగా వినియోగించుకోవడం వల్ల కరెంట్ బిల్ పెరుగుతుంది.

ఎలక్ట్రిక్ హీటర్లు కొంచెం ఖర్చుతో కూడుకున్న పని, రిపేర్లు కూడా ఎక్కువగా వస్తాయి. చాలా హీటర్లను రిపేర్ చేసే పరిస్థితులు ఉండవు. వాటిని పారవేసి కొత్తవి కొనుక్కోవాలి. ఇలా పర్యావరణాన్ని పాడుచేసే పరిస్థితి వస్తుంది. పనికిరాని హీటర్ ఎలిమెంట్ల వల్ల వ్యర్థాల్లో విషపదార్థాలు పెరిగిపోతాయి. హీటర్లకు బదులుగా ప్రత్యామ్నాయాల్ని వెతుక్కోవాలి.

కొన్ని హీటర్ల ఆన్ చేసినప్పుడ పెద్ద శబ్దం చేస్తాయి. ఇవి మనల్ని డిస్టర్బ్ చేస్తూ ఉంటాయి. ఒక వేల మనం నిద్రపోతుంటే ఆటంకాన్ని కలగజేస్తాయి. కొన్ని సందర్భాల్లో హీటర్ల పేలిపోయే ప్రమాదం ఉంది. దీని వల్ల ఇంట్లో అగ్నిప్రమాదం కూడా చోటుచేసుకోవచ్చు.

ఇంట్లో చిన్నపిల్లలు ఉంటే హీటర్ల వాడకపోవడం మంచిది. ఎందుకంటే పిల్లలకు హీటర్ అని తెలియక దాని దగ్గరకు వెళ్తే ప్రమాదం ఉంది. హీటర్ల చాలా ఉష్ణోగ్రతతో ఉంటాయి. హీటర్‌కు చేయితాకితే చర్మం లేచి వస్తుంది. కాబట్టి హీటర్లు వాడకపోతే కలిగే నష్టా చాలా తక్కువగా ఉంటుంది. హీటర్లకు బదులుగా గ్యాస్ స్టవ్‌పైన నీళ్లు వేడి చేసుకోవడం మంచిది.




రోజూ వేడి నీళ్ల స్నానం ఆరోగ్యానికి కూడా మంచిది కాదు. చలికాలంలో మాత్రమే వేడినీళ్లతో స్నానం చేయాలి. మిగతా కాలంలో చల్లటి నీళ్లతో స్నానం చేస్తే ఏ నష్టం ఉండదు. ముఖ్యంగా చిన్నపిల్లలకు హీటర్‌తో వేడి చేసిన నీళ్లను ఉపయోగించకూడదు. హీటర్ వాడకాన్ని తగ్గించినా, పూర్తిగా ఆపేసినా మీకు ఎలాంటి నష్టం జరగదు.

# భారత్ యువ నిపుణుల దేశం


- భువనేశ్వర్ లో 18వ ప్రవాస భారతీయ దినోత్సవ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ
- విభిన్న సంస్కృతుల మేళవింపు
- యువకులతో పాటు నిపుణులు ఉన్నారు
- భవిష్యత్తు యుద్ధంలో కాదు.. బుద్ధుడిలో ఉందన్న ప్రధాని
- ప్రవాసి భారతీయ ఎక్స్ ప్రెస్ రైలును ప్రారంభం
- భారత్ అంటేనే 'విశ్వ బంధు' అని ప్రకటన



**నేషనల్ బ్యూరో :** భారత్ ప్రస్తుతం యువకులైన నిపుణలతో ఉన్న దేశమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాస భారతీయ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఒడిశాలో అడుగడుగునా వారసత్వం కనిపిస్తుందని పేర్కొన్నారు. ఇక్కడినుంచి వ్యాపారులు సుమత్రా, బాలి, జావా వంటి ప్రాంతాలకు వెళ్లి వ్యాపారాలు చేసేవారని గుర్తు చేశారు. భారత్ ప్రజాస్వామ్యానికి కేవలం తల్లి లాంటిది మాత్రమే కాదు.. అది మన జీవితాల్లో భాగం. విదేశాల్లో జీవించేవారు భారత్‌కు రాయబారులుగా నేను చూస్తాను. భారత్ నుంచి యువత పూర్తి నైపుణ్యాలతో విదేశాలకు వెళ్లేలా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జీ20 సందర్భంగా దేశవ్యాప్తంగా సదస్సులు నిర్వహించి భారత్ వైవిధ్యాన్ని ప్రపంచానికి తెలియజేశాం. మన వారసత్వ, విభిన్న సంస్కృతులను ప్రపంచం గమనిస్తోంది. భారత్ స్వాతంత్ర్యం సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసులు కూడా తోడ్పడ్డారు. ప్రవాస భారతీయులు వచ్చే ఏడాది ఈ ఉత్సవానికి వచ్చే సమయంలో కనీసం ఐదుగురు విదేశీ మిత్రులను తమతోపాటు తీసుకురండి. భారత్ కేవలం యువ దేశమే కాదు.. నిపుణులైన యువకుల దేశం. భారత్‌కు 'విశ్వబంధు'గా గుర్తింపు ఉంది. దానిని మరింత బలోపేతం చేయాలి'' అని ప్రధాని మోదీ ప్రవాస భారతీయులకు పిలుపునిచ్చారు. మహాకుంభ్, సంక్రాంతి, లొహిర్, మాగ్ బిహు వంటి పండుగల సీజన్‌లో ప్రవాస భారతీయ వేడుకలు జరగడం విశేషమన్నారు. ఈసందర్భంగా ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షుడు క్రిస్టీనే కార్ల వీడియో సందేశం పంపించారు. ఆమె భారత్ పురోగతిని కొనియాడారు. రష్యా, ఇజ్రాయెల్ పేర్లను నేరుగా ప్రస్తావించకుండా భవిష్యత్తు యుద్ధంలో కాదని.. బుద్ధుడిలో ఉందని పేర్కొన్నారు. అశోకుడు ఖడ్గంతో సామ్రాజ్య విస్తరణకు అవకాశం ఉన్నా.. బౌద్ధం స్వీకరించారని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మోదీ 'ప్రవాసి భారతీయ ఎక్స్‌ప్రెస్' రైలును భువనేశ్వర్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, ఒడిశా సీఎం మోహన్‌చరణ్ మాఝీ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమికి ముగింపు పలకండి

- జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా
- ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆప్ కలిసి పోటీ చేయాలి
- లేకపోతే కూటమికి స్వస్తి చెప్పండి



**నేషనల్ బ్యూరో :** జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా విపక్ష 'ఇండియా' కూటమిని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కూటమిలో భాగమైన కాంగ్రెస్ ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలు తలెత్తడంతో ప్రతిపక్షాల ఐక్యతను సీఎం ప్రశ్నించారు. కలసికట్టుగా లేనందున కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు. 'కేంద్రంలోని ఎన్డీయే సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ఏర్పడిన విపక్ష 'ఇండియా' కూటమికి సంబంధించి ప్రస్తుతం ఏ సమావేశం జరగకపోవడం బాధాకరం. ఇప్పుడు ఈ కూటమికి ఎవరు నేతృత్వం వహిస్తారు..?దీని అజెండా ఏంటి ..?అసలు కూటమి ఎలా ముందుకుసాగుతుంది ..?ఈ అంశాలపై చర్చలే జరగడం లేదు. 2024 ఎన్నికల్లో బీజేపీ సొంతంగా మెజార్టీ రాకుండా చేసేందుకు శక్తికి మించి కృషి చేసిన ఈ కూటమి భవిష్యత్తుపై ఇప్పుడు స్పష్టత లేకుండాపోయింది. మనమంతా ఐక్యంగా ఉంటామా, లేదా అనే విషయంపై స్పష్టత లేదు'' అని ఒమర్ అబ్దుల్లా అసహనం వ్యక్తంచేశారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమిలోని భాగస్వామ్య పార్టీలన్నీ సమావేశం ఏర్పాటుకు సిద్ధం కావాలి. లోక్‌సభ ఎన్నికల కోసమే కూటమి ఏర్పడినట్లయితే.. ఇక పొత్తుకు స్వస్తి పలకండి. ఇండియా కూటమిని మూసేయండి. అలాకాకుండా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా విజయం సాధించాలంటే కలసికట్టుగా ఉండాలి. దీనిపై చర్చలు జరిపి ఒక స్పష్టతకు రావాలి అని పిలుపునిచ్చారు.



## యూకే వెళ్లేందుకు జగన్ కు సీబీఐ కోర్టు అనుమతి

- ఈనెల 11 నుంచి 30 వరకు జగన్ యూకే పర్యటన

**ఏపీ బ్యూరో :** వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతిచ్చింది. ఈ నెల 11 నుంచి 30వ తేదీ వరకు జగన్ యూకేలో లో పర్యటించనున్నారు. అక్రమాస్తుల కేసులో నిందితుడిగా ఉన్న జగన్ విదేశాలకు వెళ్లడానికి సీబీఐ కోర్టు అనుమతి తీసుకోవాలని గతంలో నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది మే 16వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ మధ్యలో లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ దేశాల్లో ఆయన పర్యటించి వచ్చారు. అనంతరం తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 3 నుంచి 25వ తేదీ వరకు యూకే వెళ్లేందుకు సీబీఐ అనుమతి కోరగా కోర్టు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. తాజాగా మూడోసారి సీబీఐకి అనుమతిని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కుటుంబసమేతంగా విదేశాలకు వెళ్లేందుకు న్యాయస్థానం అంగీకారం వ్యక్తం చేసింది.

## ప్రభుత్వ వైఫల్యంతోనే తొక్కిసలాటతో ఆరుగురి మృతి

- వైసీపీ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు ఫైర్
- అధికారులను తిట్టి పనైపోయిందంటున్న చంద్రబాబు
- ప్రభుత్వ వైఫల్యం వల్లే మరణాలు
- తిరుమలను రాజకీయాలకు దూరంగా ఉంచాలి
- సనాతన ధర్మ రక్షకుడు ఎక్కడ అంటూ పవన్ కల్యాణ్ కు కౌంటర్
- జేఈవోలే ఘటనకు కారకులు అంటూ మండిపాటు



**ఏపీ బ్యూరో :** తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడంతో మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు కూటమి ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. మానవ తప్పిదం వల్లే తిరుపతిలో ఆరుగురు చనిపోయారని మండిపడ్డారు. చంద్రబాబు వైఫల్యం వల్లే ఆరుగురు మృతి చెందారని ఆరోపించారు. అధికారులపై కోపాన్ని చూపించిన చంద్రబాబు ఏం సాధించారని నిలదీశారు. అధికారులను తిట్టి తనపనై పోయిందని చంద్రబాబు భావిస్తున్నాడని.. కానీ, ఇదే నిర్లక్ష్యం కొనసాగితే ఇలాంటి ప్రమాదాలు ఇంకా జరిగే అవకాశం ఉందన్నారు. ఏడు కొండలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సూచించారు. సనాతన ధర్మాన్ని కాపాడే పోరాట యోధుడు ఇంతవరకు ఏం మాట్లాడలేదంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై సెటైర్లు వేశారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, క్షతగాత్రులకు 25 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనను మసిబూసి మారేడు కాయ చేయాలని చూశారని.. వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారన్నారు. ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకుంటేనే మృతుల ఆత్మ శాంతిస్తుందన్నారు. వైసీపీని అణిచి వేయాలని చూస్తే అగ్నిపర్వతంలాగా తయారవుతుందని వార్నింగ్ అంబటి రాంబాబు.జేఈవోలే ఘటనకు ప్రధాన కారణం.. వారికి టీటీడీ సేవ చేయాలన్న దృక్పథం కన్నా టీడీపీకే ఎక్కువ సేవ చేస్తున్నారు..గతంలో జగన్ కొండ మీదకు వస్తానంటే పెద్ద బోర్డులు కట్టారని గుర్తు చస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ మంత్రి అంబటి రాంబాబు..

## తొక్కిసలాట క్షతగాత్రులను పరామర్శించిన సిఎం చంద్రబాబు

- స్విమ్స్ ఆసుపత్రికి చేరుకున్న సీఎం
- తొక్కిసలాట ప్రాంతాలను పరిశీలించిన సీఎం
- ఘటన ఎలా జరిగిందనే వివరాలు తెలుసుకున్న చంద్రబాబు
- మరోసారి ఇలాంటివి జరగొద్దు



**ఏపీ బ్యూరో :** తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను సీఎం చంద్రబాబు గురువారం పరిశీలించారు. అనంతరం స్విమ్స్ ఆసుపత్రికి చేరుకుని తొక్కిసలాటలో గాయపడిన క్షతగాత్రులు 35 మంది స్విమ్స్‌లో చికిత్స తీసుకుంటున్నారు. ఈ బాధితులను సీఎం పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. స్విమ్స్ వైద్యులతో మాట్లాడిన సీఎం.. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. సీఎం వెంట మంత్రులు, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఈవో శ్యామలరావు, ఇతర అధికారులు ఉన్నారు. తిరుపతిలో తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను సీఎం పరిశీలించారు. ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరఫున బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తితిదే ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. భక్తుల రద్దీ చూసి టికెట్లు ఇవ్వాలని తెలియదా? భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాక ఏం చేశారు? అని తితిదే జేఈవో గౌతమిని సీఎం ప్రశ్నించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంబులెన్స్‌ల లభ్యతపైనా సీఎం ఆరా తీశారు.

## ఖలిస్థాని టెర్రరిస్టు హత్య కేసు నిందితులకు బెయిల్

- 2023 జూన్ లో టెర్రరిస్టు నిజ్జర్ సర్రే ప్రాంతంలో హత్య
- భారత ఏజెంట్లే చంపారని కెనడా ప్రధాని ట్రూడో ఆరోపణలు
- గతంలో దెబ్బతిన్న దౌత్య సంబంధాలు



**నేషనల్ బ్యూరో :** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఘటనలో దర్యాప్తు చేపట్టిన టొరంటో పోలీసులు.. గతేడాది నలుగురు భారతీయులను నిందితులుగా పేర్కొంటూ అరెస్టు చేశారు. కాగా వారికి తాజాగా బెయిల్ మంజూరు చేశారు. నిజ్జర్ కేసు లో ఫస్ట్ డిగ్రీ అభియోగాలపై కరణ్ బ్రార్, కమల్ ప్రీత్ సింగ్, కరణ్ ప్రీత్ సింగ్, అమర్‌దీప్ సింగ్‌ను గతేడాది మే నెలలో కెనడా పోలీసులు అరెస్టు చేశారు. భారత్ కు చెందిన వీరిలో ముగ్గురు ఎడ్మంటర్ ప్రాంతంలో నివసిస్తుండగా.. అమర్‌దీప్ బ్రాంప్టన్ వాసి. గత కొన్ని నెలలుగా జైల్లో ఉన్న వీరికి కెనడాలోని దిగువ కోర్టు తాజాగా బెయిల్ మంజూరుచేసింది. అనంతరం ఈ కేసు విచారణను బ్రిటీష్‌కొలంబియా సుప్రీంకోర్టుకు బదిలీ చేస్తున్నట్లు తెలిపింది. దీనిపై ఫిబ్రవరి 11న తదుపరి విచారణ జరగనుంది.

ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ 2023 జూన్‌లో బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ అప్పట్లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. వాటిని సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. ఆ తర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని పలుమార్లు స్పష్టంగా చెప్పింది.అయినప్పటికీ కెనడా మాత్రం ఆరోపణలు చేయడం మానలేదు. ఈక్రమంలోనే నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్‌వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలన్న నిర్ణయం తీసుకుంది. దీంతో ఒట్టావా కూడా మన దౌత్యవేత్తలపై బహిష్కరణ వేటు వేసింది.



## ఈ నెల నుంచే ఉమ్మడి పౌర స్మృతి

- ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి

**నేషనల్ బ్యూరో :** ఈ నెల నుంచే ఉమ్మడి పౌర స్మృతి చట్టాన్ని అమలు చేయనున్నట్లు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. యూపీలోని బరేలీలో జరినగి ఓ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 2024, ఫిబ్రవరి ఏడో తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును పాస్ చేసిన విషయం తెలిసిందే.

## తిరుపతికి వస్తే ఏకంగా వైకుంఠానికే పంపిస్తున్నారు

- కూటమి ప్రభుత్వంపై మండిపడ్డ ఏఐసీసీ ఏపీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిళ



**ఏపీ బ్యూరో :** మొన్న లడ్డు కల్తీ.. నేడు తొక్కిసలాట కోట్లాది హిందువుల ఆరాధ్య దేవుడు, కలియుగ దైవం వెంకన్న క్షేత్రానికి మచ్చ తెచ్చి పెట్టాయని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. తిరుపతిలో నిన్న జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడం బాధాకరమని ట్విటర్‌లో పేర్కొన్నారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుపతికి వస్తే ఏకంగా వైకుంఠానికే పంపుతున్నారని ఆరోపణలు చేశారు. గోవింద నామాలు ప్రతిధ్వనించాల్సిన చోట ఘోరమైన మృత్యుఘోష ఆర్తనాదాలు వినిపించాయని అన్నారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలన యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమని వెల్లడించారు. తొక్కిసలాట ఘటనపై వెంటనే అత్యున్నత విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం అన్యాయమని అన్నారు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటించాలని, వారి ఇంట్లో అర్హులు ఉంటే ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# అమెరికాలో కార్చిచ్చు బీభత్సం

- మంటలకు కాలి బూడిదైన అధ్యక్షుడు బైడెన్ కొడుకు ఇళ్లు
- కార్చిచ్చుతో లాస్ ఏంజెల్స్ లో భారీగా మంటలు
- తట్టా, బుట్టా సర్దుకుని వెళ్లిపోయిన సంపన్నులు
- 50 బిలియన్ డాలర్ల కు పైగా నష్టం



**నేషనల్ బ్యూరో :** అమెరికాలో కార్చిచ్చు వైల్డ్‌ఫైర్ కారణంగా సంపన్నుల నగరంగా పేరొందిన లాస్ ఏంజెల్స్ కాలి బూడిదైపోతోంది. ఈ ప్రాంతంలో హాలీవుడ్ స్టార్స్‌తోపాటు బిలియనీర్లు నివసిస్తుంటారు. దీంతో మంటల్లో ఖరీదైన ఇళ్లు, కార్లు, ఇతర వస్తువులు మంటల్లో బూడిదవుతున్నాయి. ఈ కార్చిచ్చులో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ నివాసం కూడా బూడిదైపోయినట్లు తెలుస్తోంది. మాలిబులోని హంటర్ బైడెన్‌కు చెందిన అత్యంత విలాసవంతమైన మాన్షన్ పూర్తిగా దగ్ధమైపోయింది. ఇంటి ముందు ఉన్న ఖరీదైన కారు సైతం కాలి బూడిదైపోయింది. ఈ మాన్షన్ ఖరీదు 15,800 అమెరికా డాలర్లుగా తెలుస్తోంది. మాన్షన్ మొత్తం కాలి బూడిదైపోయిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

బిలియనీర్లు నివసించే పసిఫిక్ పాలిసేడ్స్‌తో పాటు పలు చోట్ల మంగళ, బుధవారాల్లో కార్చిచ్చు బీభత్సం సృష్టించింది. ఈ కార్చిచ్చు బారిన పడి ఇప్పటి వరకూ ఐదుగురు మృతి చెందగా, చాలామంది గాయపడ్డారు. 3 వేలకు పైగా విస్తీర్ణంలో ఉన్న 10 వేలకు పైగా ఇండ్లు మంటల్లో చిక్కుకోగా అందులో వెయ్యికి పైగా గృహాలు ధ్వంసమయ్యాయి. 30 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు లాస్ ఏంజెల్స్ కౌంటీ ఫైర్ చీఫ్ ఆంటోని మార్రోన్ తెలిపారు. ఈ ప్రమాదంలో శాంటామోనికా ప్రాంతంలో ఖరీదైన ఇళ్లు మంటల్లో చిక్కుకుని బూడిదయ్యాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్ముకుంది.ఖరీదైన ఇళ్లు, కార్లు, విలువైన సామగ్రి మంటల్లో కాలిబూడిదయ్యాయి. చాలా మంది తమ సామాన్లు, కార్లను ఇళ్లలోనే వదిలేసి బతుకుజీవుడా అంటూ బయటపడ్డారు. ఇళ్లు ఖాళీచేసి వెళ్లిపోయిన వారిలో పలువురు బిలియనీర్లతో పాటు హాలీవుడ్ సెలబ్రిటీ జేమ్స్ ఉడ్స్, స్టీవ్ గుటెన్‌బర్గ్ తదితరులు ఉన్నారు. ఈ కార్చిచ్చు కారణంగా భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు స్థానిక మీడియా పేర్కొంది. దాదాపు 50 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేసింది.

## తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం

- భక్తులను ఒకేసారి క్యూలైన్లలోకి ఎందుకు పంపించారు
- హైవేకు దగ్గరగా ఉండటంతో పద్మావతి పార్క్ కు భక్తుల రద్దీ



**నేషనల్ బ్యూరో :** వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో భక్తులు మృతి చెందిన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుపతి చేరుకున్నారు. బైరాగిపట్టెడలోని పద్మావతి పార్క్‌కు చేరుకున్న డిప్యూటీ సీఎం.. తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును జేసీ శుభం బన్సల్, డీఎస్పీ చెంచుబాబు పవన్‌కు వివరించారు. భక్తులను ఎందుకు ఒకేసారి క్యూలైన్లలోకి వదలాల్సి వచ్చిందని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. హైవేకు దగ్గరగా ఉండటంతో భక్తులు పెద్ద ఎత్తున పద్మావతి పార్క్‌కు వచ్చారని అధికారులు వివరించారు.

# థాయిలాండ్ ట్రిప్ కు సూపర్ ప్యాకేజీ


ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు మెదలయ్యాయి. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (IRCTC) అద్భుతమైన టూర్ ప్యాకేజీని ప్రకటించింది. అత్యంత తక్కువ ఖర్చుతో ఫారిన్ టూర్ కి ఛాన్స్ కల్పిస్తోంది. ఐఆర్ సీటీసీఏ దేశానికి టూర్ ప్యాకేజీ ప్రకటించింది, ధర ఎంత, ఏమేం చూడవచ్చు వంటి విషయాలన ఇప్పుడు చూద్దాం. క్రిస్మస్ స్పెషల్ థాయ్‌లాండ్ విత్ ఫోర్ స్టార్ అకామడషన్ ఓ ప్రత్యేక టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్యాకేజీలో భాగంగా 6 పగళ్లు, 5 రాత్రులు థాయిలాండ్ అందాలను చూడవచ్చు.

రాజధాని బ్యాంకాక్‌తో పాటు పర్యాటక ప్రదేశం పట్టాయా అందాలను చూడవచ్చు. బ్యాంకాక్‌లోని అడ్వెంచర్ సఫారీ వరల్డ్, మెరైన్ పార్క్‌లను సందర్శించవచ్చు. పట్టాయలోని కోరల్ ద్వీపాన్ని,ఫ్లోటింగ్ మార్కెట్‌ను సందర్శించే అవకాశం లభిస్తుంది. ఈ టూర్ ప్యాకేజీ డిసెంబర్ 22 నుండి డిసెంబర్ 27 వరకు కొనసాగుతుంది.

ఈ టూర్ ప్యాకేజీ ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నుంచి ప్రారంభం అవుతుంది. పర్యాటకులు డిసెంబర్ 22 రాత్రి 11:05 గంటలకు లక్నో నుంచి విమానంలో థాయిలాండ్ వెళ్తారు. టూర్ మొత్తం బ్రేక్ ఫాస్ట్,లంచ్, డిన్నర్,బస అన్నింటిని చూసుకుంటుంది. దీని కోసం మీరు ఎలాంటి ఛార్జీ చెల్లించనక్కర్లేదు. డిసెంబరు 27న రాత్రి 8:10 గంటలకు బ్యాంకాక్ నుంచి లక్నోకు తిరిగి వస్తారు. టూర్ ప్యాకేజీ కింద మొత్తం 35 సీట్లు ఉన్నాయి. ఒక్కరు మాత్రమే వెళ్లానుకుంటే రూ.74,200 చెల్లించాలి. ఇద్దరు వ్యక్తులతో వెళితే ఒక్కొక్కరికి రూ.63,500 ఉంటుంది. ముగ్గురు వ్యక్తులు ఉంటే ఒక్కో వ్యక్తికి రూ.62,900 చెల్లించాల్సి ఉంటుంది. ఇది కాకుండా 5 నుండి 11 సంవత్సరాల లోపు పిల్లలు ఉంటే ఒక్కరికి రూ.57,500.. 2 నుండి 11 సంవత్సరాల మధ్య పిల్లలు ఉంటే..బెడ్ అవసరం లే దు




# కొత్తగా పెళ్లి చేసుకునే వారు.. ఇవి అడగొద్దు



కొత్తగా పెళ్లి చేసుకునే వారు తమ భాగస్వామ్యులు గురించి చాలా తెలుసుకోవాలని తహతహలాడుతుంటారు. ఒకరి గురించి ఒకరు తెలుసుకోవాలని, ఒకరి అభిరుచులు మరొకరు తెలుసుకొనాలని అనుకుంటూ ఉంటారు. భాగస్వామి గతంలోని సంబంధాల గురించి తెలుసుకోవాలని అనుకుంటూ ఉంటారు. ఇలాంటి సున్నితమైన విషయాలను అడగడం కంటే అడగకుండా ఉండిపోవడమే మంచిది. ఒకవేళ అడగాలనుకుంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అసలు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి? భాగస్వామిని ఎలాంటి ప్రశ్నలు అడగకూడదు ముందు తెలుసుకోవాలి.


అబ్బాయి అయినా, అమ్మాయి అయినా తమ భాగస్వామి పాత సంబంధాల గురించి అడిగేటప్పుడు, ఎందుకు అడుగుతున్నారా నిజాయతీగా చెప్పాలి. కాబోయే జీవిత భాగస్వామి మీరు అడుగుతున్న విధానాన్ని, ఎందుకు అడుగుతున్నారో అన్న విషయాన్ని తప్పుగా అర్థం చేసుకోకుండా ఇలా నిజాయతీగా చెప్పేయడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు. ఈ విషయంపై మాట్లాడే ముందు వారి ఇష్టాయిష్టాలు తెలుసుకొని మాట్లాడాలి. అభ్యంతరం లేదు అన్నప్పుడే ఈ విషయం గురించి చర్చిస్తే మంచిది.

పాత సంబంధాలు గురించి అడగడం అనేది చాలా ? మో

గురించి అడిగేటప్పుడు సరైన సమయం, సరైన ప్రదేశం ఉండాలి. ప్రశాంతమైన వాతావరణంలో మీ భాగస్వామి ప్రశాంతంగా ఉన్నప్పుడే ఈ విషయం గురించి అడగండి. వారు గందరగోళంలో ఉన్నా, కోపంలో ఉన్నా ఇలాంటి విషయాల గురించి అడిగితే మీ బంధానికే ముప్పు వాటిల్లే అవకాశం ఉంటుంది. ఏ బంధంలోనైనా ఒకరిపై ఒకరికి నమ్మకం అనేది చాలా ముఖ్యం. అలాగే ఒకరినొకరు గౌరవించుకోవడం చాలా ముఖ్యం. అయితే గత రిలేషన్స్ గురించి చెప్పినా కూడా.. తమ భాగస్వామితో నమ్మకంగా ప్రేమగా జీవితాన్ని గడుపుతామనే నమ్మకాన్ని వారికి కలిగించాలి. మీరు వారిని గౌరవిస్తామనే ధైర్యాన్ని కల్పించాలి. గత బంధాల గురించి చెప్పిన వెంటనే వ్యతిరేకతను చూపకూడదు.



# చలికాలంలో చర్మ సమస్యలూ పరిష్కారం కావాలంటే?



చలికాలంతో పాటే చర్మ సమస్యలూ మొదలవుతాయి. శీతలగాలులకు ఒంట్లో తేమ తగ్గిపోయి.. దురద, చర్మం పగిలిపోవడం లాంటి ఇబ్బందులు ఎదురవుతాయి. వేడివేడి నీళ్లతో స్నానం చేయడం కూడా.. సమస్యను పెంచుతుంది. ముఖ్యంగా శీతకాలంలో పొడి చర్మం.. ప్రతిఒక్కరినీ ఇబ్బంది పెడుతుంది.చలికాలంలో చర్మ సంరక్షణకు అందరూ ఆశ్రయించేది.. మాయిశ్చరైజర్లు, క్రీమ్‌సే! అయితే, వీటి రక్షణంతా బయటి నుంచే! అదికూడా తాత్కాలికంగానే! పొడిచర్మం సమస్య పూర్తిగా పరిష్కారం కావాలంటే.. చర్మం లోపలి నుంచీ ఆరోగ్యంగా ఉండాలి. ఇందుకోసం ఆహారపు అలవాట్లలో కొన్ని మార్పులు – చేర్పులూ చేసుకోవాలి.

చర్మం రోజంతా తేమగా ఉండాలంటే.. శరీరానికి తగినంత నీరు అందించాలి. అందుకే, దాహమైనా.. కాకున్నా రోజుకు కనీసం 8 గ్లాసుల మంచినీళ్లు తాగాలి.

చలికాలం తీసుకునే ఆహారంలో నెయ్యి, నువ్వుల నూనె ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇవి చర్మాన్ని లోపలి నుంచి హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి.

స్నానానికి ముందు గోరువెచ్చని నూనెతో శరీరాన్ని మర్దనా చేసుకోవడం వల్ల చర్మానికి కావాల్సిన పోషణ అందుతుంది. రక్త ప్రసరణ పెరిగి.. చర్మం తేమగా ఉంటుంది. ఇందుకోసం బాదం, నువ్వులు, కొబ్బరి నూనెలు ఎంచుకోవడం మంచిది. రెగ్యులర్‌గా ఉపయోగించే సబ్బులను పక్కన పెట్టండి. ఇవి చర్మంలోని సహజ నూనెలను తొలగిస్తాయి. దాంతో చర్మం పొడిబారుతుంది.

కలబంద, పసుపు, వేప లాంటి సహజ పదార్థాలున్న సబ్బులను వాడండి. ముఖ్యంగా సున్నిపిండితో స్నానం చేయడం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే.. నాణ్యమైన నిద్ర చాలా అవసరం. అందుకే, రోజూ కనీసం 8 గంటలు నిద్రపోండి.

శీతాకాలంలో మామూలు 'టీ'కి బదులుగా.. అల్లం, దాల్చిన చెక్క లాంటి సుగంధ ద్రవ్యాలతో చేసిన 'హెర్బల్ టీ'ని ఎక్కువగా తీసుకోవాలి. ఇవి శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంతో పాటు, బాడీకి కావాల్సిన వేడిని అందిస్తాయి.





# మార్కెట్లకు బ్లూ-చిప్ దెబ్బ

## అమ్మకాల ఒత్తిడిలో బడా షేర్లు

## సెన్సెక్స్ 528, నిఫ్టీ 162 పాయింట్లు డౌన్

ముంబై, జనవరి 9: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలకు లోనయ్యాయి. మార్కెట్ హెవీ వెయిట్ షేర్లైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ప్రకటించే ఆర్థిక ఫలితాలు ఎలా? ఉంటాయోనన్న భయాందోళనలు మదుపరులను వెంటాడాయి. అలాగే తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

పేలవమైన చైనా రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు, అమెరికా బాండ్లలో అమ్మకాల ఒత్తిడి కూడా నష్టపర్చాయి. ఈ క్రమంలోనే అంతా పెట్టుబడుల ఉపసంహరణకు తెగబడ్డారు. దీంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 528.28 పాయింట్లు లేదా 0.68 శాతం పడిపోయి 78వేల మార్కుకు దిగువన 77,620.21 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 605.57 పాయింట్లు క్షీణించడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 162.45 పాయింట్లు లేదా 0.69 శాతం దిగజారి 23,526.50 వద్ద ముగిసింది.

### సెన్సెక్స్ 30 షేర్లలో..

టాటా స్టీల్, జొమాటో, ఎల్‌అండ్‌టీ, టాటా మోటర్స్, అదానీ పోర్ట్స్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు ప్రధానంగా సెన్సెక్స్‌లో నష్టాలను చవిచూశాయి. దేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అక్టోబర్-డిసెంబర్‌కుగాను 11.95 శాతం వృద్ధితో రూ.12,380 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అయితే మార్కెట్ ముగిశాక ఈ ఆర్థిక ఫలితాలు వెలువడ్డాయి. దీంతో ఆ షేర్‌పై ఈ ప్రభావం లేకుండాపోయింది. ఇక నెస్లే, హిందుస్థాన్ యునీలివర్, ఎంఅండ్ఎం, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు పుంజుకున్నాయి.

### రంగాలవారీగా..

రియల్టీ 2.90 శాతం, చమురు-గ్యాస్ 2.19 శాతం, ఎనర్జీ 1.83 శాతం, పవర్ 1.68 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.54 శాతం, బీఎస్ఈ ఫోకస్డ్ ఐటీ 1.14 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.17 శాతం, మిడ్‌క్యాప్ 0.96 శాతం మేరకు పడిపోయాయి. కాగా, ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. ఐరోపా మార్కెట్లూ మిశ్రమంగా ట్రేడ్ అవుతున్నాయి.

## మీడియాలో వస్తోన్న వార్తలతో

# మానసిక వేదనకు గురౌతున్నా

## సోషల్ మీడియాలో పోస్టులపై చాహల్ భార్య ధనశ్రీ

టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ధనశ్రీ వర్మ విడాకులు తీసుకోబోతున్నారంటూ గత కొంత కాలంగా ప్రచారం సాగుతోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా ధనశ్రీ పెట్టిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంతకీ ఆమె ఏం చెప్పిందంటే చాహల్ - ధనశ్రీవర్మ 2020లో వివాహబంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. అయితే గత కొన్ని రోజులుగా చాహల్, ధనశ్రీ దంపతులు విడిపోతున్నారంటూ మీడియాలో వార్తలు జోరుగా ప్రచారం అవుతున్నాయి. ఎందుకంటే వీరిద్దరూ ఒకరి నొకరు ఇన్‌స్టాగ్రామ్‌లో అన్ ఫాలో చేసుకోవడంతో పాటు చాహల్ తన ఖాతా నుంచి భార్య ఫొటోలను తొలగించడంతో ఈ ఊహాగానాలు మరింత ఎక్కువయ్యాయి. వాస్తవానికి చాహల్ జంట సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. కానీ ఆ తర్వాత ఈ జంట పెట్టిన పోస్టులు అభిమానులను గందర గోళానికి గురి చేశాయి. దీంతో వీరిద్దరు విడాకులు తీసుకోబోతున్నారంటూ వార్తలు గట్టిగా వచ్చాయి. ఈ క్రమంలోనే దీనిపై స్పందించిన చాహల్, తాము విడిపోవడం లేదని స్పష్టత ఇచ్చాడు. కానీ మళ్లీ వీరిద్దరి మధ్య ఏమైందో స్పష్టంగా తెలీదు కానీ, ఈ జంట చేసిన కొన్ని చర్యల వల్ల వీరి విడుపోతున్నారనే ప్రచారం మరోసారి మొదలైంది. ఈ క్రమంలోనే తాజాగా ధనశ్రీ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. కొన్ని రోజులుగా మీడియాలో వస్తోన్న వార్తల వల్ల తాను మానసిక వేదనకు గురౌతున్నట్లు ఆవేదన వ్యక్తం చేసింది. "గత కొద్ది రోజులుగా నేను, నా ఫ్యామిలీ కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. నిజా నిజాలు తెలుసుకోకుండానే అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. నాపై ద్వేషం కలిగేలా సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారు. నిజంగా ఈ విషయం నన్ చాలా బాధిస్తోంది. ఈ స్థాయికి రావడానికి నేను ఎన్నో ఏళ్లుగా శ్రమిస్తున్నాను. నేను మౌనంగా ఉన్నానంటే దానర్థం బలహీనంగా ఉన్నట్లు కాదు. సోషల్ మీడియాలో నెగటివిటీ ఉన్నప్పటికీ ఇతరులపై కరుణ చూపాలంటే ధైర్యం ఎంతో అవసరం. నేను వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని విలువలతో ముందుకు సాగుతున్నాను. ఎప్పటికైనా నిజమే విజయం సాధిస్తుంది. దాన్ని సమర్థించుకోవాల్సిన అవసరం లేదు" అని ధనశ్రీ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టింది.

# బెంగాల్ జట్టు ఆటగాళ్లకు గుడ్ న్యూస్

## భారీ నజరాను ప్రకటించిన బెంగాల్ ప్రభుత్వం

రీసెంట్ గా జరిగిన ఓ ప్రతిష్టాత్మక ట్రోఫీలో ఆ జట్టు రికార్డ్ స్థాయిలో 33వ సారి విజయాన్ని అందుకుంది. దీంతో ప్రభుత్వం ఆ జట్టులోని 22 మంది ఆటగాళ్లకు భారీ నజరానాతో పాటు పోలీస్ ఉద్యోగాలను ప్రకటించింది. సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్ ను ముద్దాడిన బెంగాల్ జట్టు ఆటగాళ్లకు ఆ రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారికి భారీ నజరాను ప్రకటించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలను అందించనున్నట్లు తెలిపింది. ఈ నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ టోర్నీలో బెంగాల్ జట్టు రికార్డు స్థాయిలో 33వసారి ట్రోఫీని గెలుచుకుంది. ఈ సందర్భంగా గెలిచిన జట్టులోని ఆటగాళ్లకు పోలీస్ విభాగంలో ఉద్యోగాలను ఇస్తున్నట్లు అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. ప్లేయర్స్ ను అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)లుగా నియమించనున్నట్లు తెలిపింది. సంతోష్ ట్రోఫీ విజేతలకు తాజా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెంగాల్ క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్ ఈ విషయాన్ని అధికారికంగా తెలిపారు. జట్టులోని మొత్తం 22 మంది ఆటగాళ్లకు ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలకు సంబంధించిన ప్రక్రియ కూడా పూర్తైందని చెప్పుకొచ్చారు. ఇంకా జట్టులోని సభ్యులందరికీ రూ.50 లక్షల నజరానా కూడా ప్రకటించారు. కాగా, ఇటీవలే హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం వేదికగా సంతోష్ ట్రోఫీ ఫైనల్ జరిగింది. ఈ తుది పోరులో 1-0 తేడాతో కేరళను ఓడించి బెంగాల్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ రికార్డు స్థాయిలో 33వ సారి ప్రతిష్టాత్మక సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నీలో విజేతగా నిలిచింది. వాస్తవానికి ఈ తుదిపోరులో మ్యాచ్ అదనపు సమయానికి వెళ్తుందేమో అని అంతా అనుకున్నారు. కానీ ఇంజూరీ సమయంలో రాబి (94వ) బంతిని నెట్‌లోకి కొట్టి బెంగాల్ కు విజయాన్ని ఖాయం చేశాడు. ఆదిత్య హెడర్‌తో బంతిని రాబి సమీపానికి పంపాడు. దీంతో అతడు వెంటనే గోల్ చేసేశాడు.

# ఇంగ్లండ్ సిరీస్‌తో జట్టులోకి షమీ రీఎంట్రీ!

## వైద్య బృందం పర్యవేక్షణలో షమీ




టీమ్?ఇండియా అభిమానులకు గుడ్ న్యూస్. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు జరిగే ఇంగ్లండ్?తో వన్డే సిరీస్?కు టీమ్?ఇండియా పేసర్ మహ్మద్ షమీ అందుబాటులో ఉంటాడని తెలుస్తోంది. 2023 నవంబరులో జరిగిన ప్రపంచకప్ ఫైనల్ తర్వాత జట్టుకు దూరంగా షమీ ఇంగ్లండ్?తో సిరీస్?తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా, ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. కుడి మడమకు శస్త్రచికిత్స చేయించుకున్న షమీని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం నిశితంగా పరిశీలిస్తోందని సమాచారం. మడమ గాయం నయమైనా, మోకాలిలో స్వల్ప వాపు ఉండటం వల్లే బోర్డర్-గావస్కర్ ట్రోఫీకి అతడ్ని ఎంపిక చేయలేదట. షమీ పూర్తిగా గాయం నుంచి కోలుకుంటే ఇంగ్లండ్?తో జరిగే వన్డే సిరీస్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంపిక చేసే జట్టులో అతడికి చోటు దక్కనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్?సీఏ) వైద్య బృందం నిశిత పరిశీలనలో షమీ ఉన్నాడు. షమీతో నిత్యం ఒక ఎన్?సీఏ ఫిజియో లేదా ట్రైనర్ ఉంటున్నారట. రాజ్?కోట్?లో జరిగిన సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో ఆడినప్పుడు కూడా షమీతో ఫిజియో వెళ్లారట. ఇంగ్లండ్ తో జరిగే వన్డేలు, టీ20 సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ఎంపిక చేయడానికి జనవరి 12న బీసీసీఐ సెలక్షన్ కమిటీ సమావేశం కానుంది. జనవరి 22- ఫిబ్రవరి 2 వరకు ఇంగ్లాండ్?తో భారత్ 5 టీ20లు ఆడనుంది. ఆ తర్వాత 3 వన్డేలు ఆడనుంది. టీమ్?ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ దాదాపు 417 రోజులుగా అంతర్జాతీయ క్రికెట్?కు దూరంగా ఉన్నాడు. చివరిగా వన్డే వరల్డ్?కప్ 2023లో ఆడాడు. మెగా టోర్నీలో చీలమండ గాయమవ్వడం వల్ల లండన్ వెళ్లి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆ తర్వాత కోలుకొని ఫిట్ నెస్ సాధించి దేశవాళీ క్రికెట్ ఆడటం మొదలుపెట్టాడు. నిజానికి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి షమీని ఎంపిక చేయాలని సెలక్టర్లు భావించారు. కానీ, మోకాలిలో వాపు రావడం వల్ల పక్కన పెట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత క్రమంగా కోలుకోవడం వల్ల త్వరలో జరగబోయే ఇంగ్లండ్? సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి షమీని సెలక్టర్లు పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఒకే ఓవర్ లో 7 ఫోర్లతో రాణించిన

# నారాయణ్ జగదీశన్



తమిళనాడు ఓపెనర్, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ బ్యాటర్ నారాయణ్ జగదీశన్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ప్రస్తుతం జరుగుతోన్న విజయ్ హజారే ట్రోఫీలో తన అద్భుతమైన ప్రదర్శనతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకున్నాడు. రాజస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో జగదీశన్ ఒకే ఓవర్ లో వరుసగా 6 ఫోర్లు బాది అందర్నీ ఆశ్చర్యపరిచాడు. బరోడా వేదికగా ఈ ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ పోరులో తొలి ఇన్నింగ్స్ లో రాజస్థాన్ 267 పరుగులు చేసింది. అనంతరం 268 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన తమిళనాడు జట్టులో జగదీశన్ స్టన్నింగ్ పెర్ ఫార్మెన్స్ చేశాడు. రాజస్థాన్ పేసర్ అమన్ సింగ్ షెకావత్ వేసిన రెండో ఓవర్ లో 29 పరుగులు చేశాడు. ఈ ఓవర్ లో తొలి బంతి వైడ్ వేయగా అది బౌండరీ వెళ్లింది. అలా వైడ్ డెలివరీ బౌండరీతో మొదలైన ఈ ఓవర్ లో జగదీశన్ ఆధిపత్యం ప్రదర్శిస్తూ వరుసగా ఆరు ఫోర్లు బాదేశాడు. ఈ క్రమంలోనే కేవలం 33 బంతుల్లో 9 ఫోర్ల సాయంతో హాఫ్ సెంచరీ మార్క్ ను కూడా టచ్ చేశాడు. మొత్తంగా 52 బంతుల్లో 10 బౌండరీల సాయంతో 65 పరుగులు చేశాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కాగా, తమిళనాడు వికెట్‌కీపర్, ఓపెనర్ అయిన జగదీశన్ 2018 నుంచి 2022 వరకు ధోనీ గైడెన్స్ లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ (277) చేసిన రికార్డు ను తన పేరిట రాసుకున్నాడు జగదీశన్. ఇతడిని 2023 ఐపీఎల్ ఆక్షన్ లో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు రూ. 90 లక్షలకు దక్కించుకుంది. ఇక 2024, 2025 సీజన్ లో జగదీశన్‌ను కొనుగోలు చేసేందుకు ఏ ఫ్రాంచైజీ కూడా ఆసక్తి చూపలేదు. మొత్తంగా ఐపీఎల్‌లో 13 మ్యాచ్‌లు ఆడిన జగదీశన్ 110.20 స్ట్రైక్ రేట్ తో 162 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇక తాజాగా జరిగిన మ్యాచ్ విషయానికొస్తే, మొదట బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ 47.3 ఓవర్లలో 267 పరుగులకు ఆలౌట్ అయింది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లు పడగొట్టి రాజస్థాన్‌ను గట్టిగా అడ్డుకున్నాడు. రాజస్థాన్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ అభిజీత్ తోమర్ (125 బంతుల్లో 111 బీ 12 ఫోర్లు, 4 సిక్సర్లు) శతకంతో, సారథి మహిపాల్ లోమ్రార్ (49 బంతుల్లో 60బీ 3 ఫోర్లు, 4 సిక్సర్లు) హాఫ్ సెంచరీతో మెరిశారు.

## ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం కానున్న

# ఆసీస్ కీలక ప్లేయర్



టీమిండియాపై బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విజయం సాధించిన ఆస్ట్రేలియా జట్టుకు బ్యాడ్ న్యూస్ అందింది. జట్టులోని కీలక ప్లేయర్.. త్వరలోనే ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం కానున్నట్లు తెలిసింది. అతడెవరంటే? ఇటీవలే ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విజయం సాధించి ప్రస్తుతం ఫుల్ జోష్ మీదుంది ఆస్ట్రేలియా జట్టు. అయితే ఇప్పుడా జట్టుకు ఓ షాక్ తగిలింది! ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటాడా లేదా అనేది అనుమానంగా మారింది. తాజాగా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డ్.. లంకతో జరగబోయే రెండు టెస్ట్ మ్యాచుల సిరీస్ కోసం జట్టును ప్రకటించింది. ఇందులో కమిన్స్ పేరు లేదు. వ్యక్తిగత కారణాలతో అతడు అందుబాటులో ఉండట్లేదని తెలిపింది. ఎందుకంటే లంకతో సిరీస్ జరిగే సమయానికి కమ్మిన్స్ భార్యకు రెండో డెలివరీ అయ్యే అవకాశం ఉంది. దీంతో పాటే కమ్మిన్స్ కు ప్రస్తుతం చీలిమండ గాయమైంది. ఈ విషయాన్ని ఆస్ట్రేలియా చీఫ్ సెలక్టర్ జార్జ్ బెలీ చెప్పాడు. కమిన్స్ కు త్వరలోనే గాయం తీవ్రత తెలుసుకోవడానికి స్కానింగ్ చేస్తారని చెప్పుకొచ్చాడు. దీంతో, ప్యాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటాడా లేదా అనేది ప్రస్తుతం అనుమానంగా మారింది. ఎందుకంటే గాయం తీవ్రత ఎక్కువ ఉంటే అతడు ఈ మెగా టోర్నీకి దూరమయ్యే అవకాశం ఉందని ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. "కమిన్స్ కు స్వల్ప స్థాయిలో చీలమండ గాయమైంది. నాకు తెలిసి వచ్చే వారం అతడు స్కానింగ్ కు వెళ్తాడు. రిపోర్ట్ లో అతడి గాయం తీవ్రతపై ఓ స్పష్టత వస్తుంది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీలో అతడు పాల్గొంటాడా లేదా అనేది ప్రస్తుతం కచ్చితంగా చెప్పలేం. స్కానింగ్ రిపోర్ట్ వచ్చే వరకు ఎదురు చూడాల్సిందే." అని అన్నాడు. కాగా, ఆస్ట్రేలియా జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ బీలో ఉంది. ఈ కేటగిరీలో అఫ్గానిస్థాన్, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లు ఉన్నాయి. ఈ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా తన తొలి మ్యాచ్ ను ఫిబ్రవరి 22న లాహెూర్ లోని గడాఫీ స్టేడియంలో ఇంగ్లాండ్ తో తలపడనుంది.


# అన్ని ఫార్మాట్లలో బుమ్రానే బెస్ట్



## ఆసీస్ మాజీ కెప్టెన్ క్లార్క్ ప్రశంసలు

బోర్డర్- గావస్కర్ ట్రోఫీని భారత్ చేజార్చుకున్నప్పటికీ, టీమ్?ఇండియా పేసర్ జస్ప్రీత్? బుమ్రా అద్భుత సూపర్ పెర్ఫామెన్స్?తో ఆకట్టుకున్నాడు. ఈ సిరీస్?లో మొత్తం 32 వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన అతడిపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ఆసీస్ మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ కూడా బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు. అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ బౌలర్ బుమ్రా అని కొనియాడాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత బుమ్రా పెర్ఫామెన్స్ గురించి తాను ఆలోచించానని క్లార్క్ తెలిపాడు. అన్ని ఫార్మాట్లలో బుమ్రానే అత్యుత్తమ బౌలర్ అని అభిప్రాయపడ్డాడు. "చాలా మంది గొప్ప ఫాస్ట్ బౌలర్లు నాకు తెలుసు. గ్లెన్ మెక్‌గ్రాత్, ఆంబ్రోస్ లాంటి వారు ఉన్నా, వారు టీ20 ఫార్మాట్లో ఆడలేదు. అందుకే నేను బుమ్రా పేరు చెబుతున్నాను. ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎలాంటి ఫార్మాటైనా బుమ్రా అదరగొడతాడు. అదే అతడిని గొప్ప బౌలర్‌గా మార్చింది. బుమ్రా జట్టులో ఉంటే సిడ్నీ టెస్టు భారత్ గెలుస్తుందని నేను అనుకున్నాను. టీమ్‌ఇండియాలోని ఇతర బౌలర్ల కంటే బుమ్రా చాలా మెరుగ్గా ఉన్నాడు." అని క్లార్క్ బుమ్రా ప్రశంసలతో ముంచెత్తాడు. బుమ్రాపై ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ సైతం ప్రశంసలు కురిపించాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన సిడ్నీ టెస్టులో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ లో గాయం కారణంగా బుమ్రా మైదానంలోకి దిగలేదు. ఒకవేళ అతడు బౌలింగ్ చేసి ఉంటే పరిస్థితి ఇంకోలా ఉండేదని ఫించ్ అభిప్రాయపడ్డాడు. 'సిడ్నీ టెస్టు చివరి ఇన్నింగ్స్ లో బుమ్రా బౌలింగ్ చేసి ఉంటే ఆస్ట్రేలియా పరిస్థితి ఎలా ఉండేది? ఆసీస్ గెలిచింది కానీ, పరిస్థితి అనుకున్నదానికంటే క్లిష్టంగా మారేది" అని ఫించ్ పేర్కొన్నాడు. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత పేసర్ 5 టెస్టుల్లో 32 వికెట్లు తీశాడు. దీంతో అతడిని 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. అలాగే రెండు టెస్టులకు టీమ్?కు సారథ్యం వహించిన బుమ్రా ఒక గెలుపును జట్టుకు అందించాడు. ఈ క్రమంలో బుమ్రా బౌలింగ్?తో పాటు కెప్టెన్సీపై కూడా పలువురు ప్రశంసలు కురిపించారు. కాగా, బోర్డర్- గావస్కర్ ట్రోఫీని 1-3 తేడాతో భారత్ చేజార్చుకుంది.

## సినిమా



# నేను బయోఫిక్ తీస్తే అతడి జీవిత చరిత్రనే తెరకెక్కిస్తా

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, యంగ్ బ్యూటీ కియారా అద్వానీ జంటగా నటించిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శంకర్ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. 'రజనీకాంత్ గొప్ప వ్యక్తి. ఈ విషయం ఎంతో మందికి తెలుసు. నాకు ప్రస్తుతానికి బయోపిక్‌ను తెరకెక్కించాలనే ఆలోచన లేదు. ఒకవేళ భవిష్యత్తులో ఆ ఆలోచన వస్తే రజనీ కాంత్ బయోపిక్‌నే తీస్తాను' అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా.. నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

## SONU SOOD



# హీరో సోనూసూద్ మరో సంచలన నిర్ణయం

బాలీవుడ్ హీరో సోనూ సూద్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఫతే'. ఈ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఈ మూవీ సంక్రాంతి కానుకగా ఈనెల 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మూవీ టీమ్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఫతే మూవీ రిలీజ్ రోజు టికెట్స్ కేవలం రూ.99 కే ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సోనూ సూద్ ఓ వీడియోనూ రిలీజ్ చేశారు. ట్విటర్‌లో వీడియో షేర్ చేసిన సోనూ సూద్ టికెట్స్ @99.. ఇంకేం ఆలోచిస్తున్నారంటూ పోస్ట్ చేశారు. కానీ సినిమా విడుదల రోజు అంతా టికెట్స్ రేట్లు పెంచాలని కోరుకుంటే.. సోనూ ఏంటి ఇలా చేశారని నెట్టింట చర్చించుకుంటున్నారు. దీనిపై ఇన్‌స్టాలోనూ వీడియో రిలీజ్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలో సోనూ సూద్ మాట్లాడుతూ..'2020 కోవిడ్ సమయంలో సహాయం కోసం నన్ను చాలామంది సంప్రదించారు. అందులో ఎక్కువగా సైబర్ క్రైమ్ బా

వారి ఖాతాల నుంచి డబ్బు కొట్టేశారు. ఇది నాకు చాలా బాధ కలిగించింది. ఫతే సినిమాలో నేను సామాన్యుడి కథను చెప్పాలనుకున్నా. ఫతేహ్ అనేది సామాన్యుల కోసమే రూపొందించిన చిత్రం. ఇది భారతదేశం అంతటా అందరూ చూసేలా అందుబాటులో ఉండాలని కోరుకున్నా. అందుకే మేము మొదటి రోజు టిక్కెట్‌ల ధర కేవలం రూ.99 కే నిర్ణయించాము. ఈ సినిమా నుండి వచ్చిన మొత్తం లాభాలను స్వచ్ఛంద సంస్థగా కు విరాళంఇస్తాను.' అని ప్రకటించారు.

# నిధి అగర్వాల్ కు సోషల్ మీడియాలో వేధింపులు



సోషల్ మీడియా సెలబ్రెటీలున వేధించడం పెరిగిపోయింది. సామాన్యులతో పాటు పలువురు సెలబ్రిటీలు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. మొన్న మలయాళీ బ్యూటీ హనీరోజ్.. సోషల్ మీడియా ద్వారా తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో నటికి కూడా అదే పరిస్థితి ఎదురైంది

కథానాయిక నిధి అగర్వాల్ సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొంది. ఈ విషయంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోషల్ మీడియా ద్వారా తనను ఇబ్బందికి గురిచేస్తూ, వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాదు తనను చంపేస్తానంటూ బెదిరింపు కామెంట్స్ పెడుతున్నట్లు తెలిపింది. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరింది. నటి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, నిధి అగర్వాల్ ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్ట్స్ చేస్తోంది. ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పాన్ ఇండియా చిత్రాల్లో మెరిసేందుకు సిద్ధమైంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో 'హరిహర వీరమల్లు', పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'రాజా సాబ్' లో నటిస్తోంది. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. ఇక ఈ రెండు చిత్రాలతోపాటు తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తోంది ఈ ఇస్మార్ట్ భామ.

# డాకుమహారాజ్ సెట్ లో ఎమోషనల్ సీన్

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం డాకు మహారాజ్ ఎన్‌బీకే 109 (NBK109)గా బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. కాగా ఈ సినిమా చివరి రోజు షూటింగ్‌లో భావోద్వేగపూరిత సన్నివేశం చోటుచేసుకుంది. డాకు మహారాజ్‌లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన వేద అగర్వాల్ తన నానాజీ (బాలకృష్ణ)కు వీడ్కోలు పలికే సమయం రావడంతో ఎమోషనల్ అయింది. కన్నీళ్లు పెట్టుకుంటున్న వేదను దగ్గరకు తీసుకొని ఓదార్చాడు బాలకృష్ణ. సెట్స్‌లో నటీనటుల మధ్య ఎలాంటి అనుబంధం ఉంటుందో కండ్లకు కట్టినట్టు చూపించే ఈ సీన్‌ను చూసి అక్కడున్నవాళ్లంతా భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.